రైతులకు రుణమాఫీ ఏమైంది?

- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలుచేయాలి
- బస్సుల సంఖ్యను పెంచాలి
- గృహజ్యోతి పథకాన్ని అందరికీ వర్తింపచేయాలి
- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

వాటర్ సర్వీసింగ్‌లో పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్య పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, మార్చి 6: రైతులకిచ్చిన రూ.2లక్షల పంటరుణమాఫీ హామీ ఏమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం గవ్వలపల్లి చౌరస్తాలో దుర్గాభవానీ వాటర్ సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గృహజ్యోతి పథకాన్ని అర్హులైన ప్రతిఒక్కరికీ అందించాలన్నారు. మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళకు రూ.2500 అందిస్తామని, ఇప్పటికీ ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. అనంతరం గవ్వలపల్లి గ్రామానికి చెందిన భూపాలకృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. రూ.2లక్షల బీమా చెక్కును మృతుడి భార్య యాదమ్మకు అందజేశారు. ఆమెతో జడ్పీటీసీ మాధవి, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నేతలు రమేశ్, ఉదయ్, లాలు, నవీన్‌గౌడ్, భిక్షపతి, కొమురయ్య, సంతోష్ ఉన్నారు.

జిల్లాలో సజావుగా ఇంటర్ పరీక్షలు

- 95 శాతం హాజరు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 6 : జిల్లాలో ఇంటర్ పరీక్షలు ఏడో రోజు బుధవారం సజావుగా నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 30 పరీక్ష కేంద్రాల్లో 5,741 మందికి 5,452 మంది హాజరయ్యారు. జనరల్‌లో 5,110 మందికి 4,874మంది, ఒకేషనల్‌లో 631 మందికి 578 మంది విద్యార్థులు హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 95శాతం హాజరయ్యారన్నారు. జిల్లాలో ఎక్కడా డీబార్ లేదా మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడలేదని, జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో 'పది' ప్రశ్నాపత్రాలు

వెల్దుర్తి, మార్చి 6 : 18 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండడంతో ప్రశ్నపత్రాలను రూట్ ఆఫీసర్, శివ్వంపేట ఎంఈవో బుచ్యానాయక్ వెల్దుర్తికి బుధవారం తీసుకొచ్చారు. వీటిని వెల్దుర్తి, కుకునూర్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు సీతారాం, సాంబయ్యకు అందజేశారు. ప్రశ్నాపత్రాలను సబ్జెక్టుల వారీగా సీల్ చేసి అధికారులు ఆ పెట్టెలను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు. రూట్ ఆఫీసర్ బుచ్యానాయక్ మాట్లాడుతూ వెల్దుర్తి మండలంలో రెండు, శివ్వంపేట మండలంలో నాలుగు, తూప్రాన్ మండలంలోని ఏడు పరీక్ష కేంద్రాలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఆయా పోలీస్ స్టేషన్లలో భద్రపర్చినట్లు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో పార్ట్‌టైమ్ ఉద్యోగాలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 6: జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వాసంతిపిళ్లై బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూజీసీ స్థాయిలో పార్ట్‌టైమ్ ఫిజిక్స్, జువాలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టులలో బోధించేందుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పీజీ, సెట్, నెట్ అర్హత ఉండాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈనెల 7 నుంచి 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమాచారం కోసం 7901097706 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సందేశ్‌ఖాళీ నిందితులను శిక్షించాలి

రామాయంపేట/ రామాయంపేట రూరల్, మార్చి 6 : వెస్ట్ బెంగాల్‌లోని సందేశ్‌ఖాళీ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం రామాయంపేట బస్టాండ్ ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో నిందితుల దిష్టిబొమ్మలు దహనం చేశారు. కార్యక్రమంలో వంశీ, రోహిత్, సాయి, రవితేజ, భరత్, అమృత, సంధ్య, కావ్య పాల్గొన్నారు.

కారు డ్రైవర్ మృతి

రామాయంపేట, మార్చి 6 : చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో కారు డ్రైవర్ మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. రామాయంపేటకు చెందిన కారు డ్రైవర్ ఎండీ సలీం (50) తన కారును మంగళవారం కిరాయికీ వెళ్లి తిరిగి అదే రోజు రామాయంపేట రోడ్డుపై నిలిపి, చాతిలో నొప్పి వస్తున్నదని ఇతర డ్రైవర్లకు తెలిపాడు. వెంటనే వారు స్థానిక దవాఖానకు తరలించగా, పరిస్థితి విషమంగా ఉండడంతో మల్లారెడ్డి నారాయణ, తర్వాత గాంధీ దవాఖానలకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంలో బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు కూతుర్లు ఉన్నారు.

సైకిల్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

వెల్దుర్తి, మార్చి 6 : పొలం నుంచి ఇంటికి తిరిగి వస్తూ సైకిల్‌పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాలు.. వెల్దుర్తికి చెందిన మహ్మద్ హుస్సేన్ (67) మంగళవారం పొలానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి, రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించ లేదు. బుధవారం ఉదయం తూప్రాన్ కు పోయేదారిలో వెల్దుర్తి గంగమ్మ ఆలయం సమీపంలో రోడ్డు కింద పడి మృతి చెంది ఉన్నాడు. కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సమావేశంలో మాట్లాడుతున్న కొండా దేవయ్య పటేల్

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్యపటేల్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 6: మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్యపటేల్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని మున్నూరుకాపు భవనంలో జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో మున్నూరుకాపులు 40లక్షలకు పైగా ఉన్నప్పటికీ ప్రభుత్వాలు వారి సంక్షేమం గురించి పట్టించుకోవడంతో లేదన్నారు. మున్నూరుకాపులకు ప్రభుత్వాలు ఎలాంటి సబ్సిడీ పథకాలు అందించలేదన్నారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసే పార్టీలకే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఇస్తామన్నారు. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో, కార్పొరేషన్ ఎన్నికల్లో మున్నూరుకాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని దేవయ్య డిమాండ్ చేశారు. సమావేశంలో యువక మండలి రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్, జిల్లా అధ్యక్షుడు బోనగిరి చంద్రశేకర్, మహిళా విభాగం అధ్యక్షురాలు సబిత, జిల్లా కో ఆర్డినేటర్ వీర్‌కుమార్, గట్టేశ్, బండ నారాయణ, నాగభూషణం, విజయ్, నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యశోద

మహిళా దివ్యాంగులకు రక్షణ కల్పించాలి

- మహిళా దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షురాలు యశోద

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 6: మహిళా దివ్యాంగుల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని జాతీయ దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షురాలు యశోద డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో జాతీయ దివ్యాంగుల హక్కుల వేదిక మహిళా విభాగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యశోద మాట్లాడుతూ మహిళా దివ్యాంగులపై వివక్ష, వేధింపులు కొనసాగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు కృషి చేయడం లేదన్నారు. వీరి స్వయం ఉపాధి కోసం కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 23, 24వ తేదీల్లో హైదరాబాద్‌లో జరుగనున్న మహిళా దివ్యాంగుల రాష్ట్ర సదస్సుకు జిల్లా నుంచి పెద్దఎత్తున వెళ్లి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో స్వరూప, చంద్రమ్మ, కవిత, దుర్గ, వెంకటమ్మ, యాదమ్మ, కేశమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

చిలిపిచెడ్, మార్చి 6 : విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో రాణించడంతో శారీరక, మానసిక దృఢత్వం ఏర్పడి భవిష్యత్తులో విజయాలు సాధిస్తారని నోడల్ అధికారి, సోమక్కపేట హెచ్ఎం విఠల్ అన్నారు. నర్సాపూర్‌లో జరిగిన మార్షల్‌ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్‌బీఆర్ నేషనల్ ఓపెన్ కుంగ్‌ఫూ అండ్ కరాటే పోటీల్లో సోమక్కపేట ఉన్నత పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్ని బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో మాస్టర్ నవీన్, టీచర్లు భానుకిరణ్, శ్యామ్ సుందర్, రాజ్‌కుమార్, డేవిడ్‌రాజ్, ప్రవీణ్, శ్రీకాంత్‌శర్మ, సంగీత పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ చింత స్వప్న

టేక్మాల్, మార్చి 6: మండలంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎంపీపీ చింత స్వప్న రవి బుధవారం అందజేశారు. మండలంలో 32 కల్యాణలక్ష్మి, 4 షాదీ ముబారక్ చెక్కులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నిమ్మవాణి రవి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు యూసూఫ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు మజర్, ఎంపీడీవో రియాజొద్దీన్, తహసీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులు పూర్తి వివరాలు అందజేయాలి

అల్లాదుర్గం, మార్చి6: గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలు అందజేయకపోతే ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో అందజేయాలని ఎంపీడీవో శంకర్ తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తునికి నల్లపోచమ్మ ఆలయంలో వేలంపాట

కౌడిపల్లి, మార్చి 6: మండలంలోని తునికి నల్లపోచమ్మ ఆలయం వద్ద బుధవారం ఈవో మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయల విక్రయించడానికి టెండర్ నిర్వహించారు. ఈ వేలంలో నలుగురు పాల్గొన్నారు. తునికి గ్రామానికి చెందిన బండ ప్రవీణ్‌గౌడ్ రూ.19 లక్షలకు టెండర్ దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కొబ్బరికాయల విక్రయం టెండర్ ఆదాయం రూ.19 లక్షలు వచ్చాయన్నారు. వాటిని అమ్మవారి పేర బ్యాంకులో జమ చేస్తామన్నారు. కొబ్బరికాయల విక్రయంలో పసుపు, కుంకుమ, అగర్‌బత్తి బట్ట కవర్‌తో పాటు భక్తులకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు గోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఐదు రోజుల జైలుశిక్ష

రామాయంపేట రూరల్, మార్చి 6 : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష పడినట్లు రామాయంపేట ఎస్సై రంజిత్ తెలిపారు. రామాయంపేటకు చెందిన మర్కు సురేశ్ మంగళవారం రాత్రి మద్యం సేవించి బైక్ నడుపుతుండగా పట్టుబడ్డాడు. బుధవారం మెదక్ మొబైల్ కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ కల్పన ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మున్సిపల్ దుకాణాలు ఖాళీ చేయాల్సిందే

- మెదక్ పట్టణంలో ఉద్రిక్తత
- అధికారులతో దుకాణాదారుల వాగ్వాదం.. దుకాణాలకు తాళాలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 6: మున్సిపల్ దుకాణాల గడువు తీరినా ఖాళీ చేయకపోవడంతో దుకాణాల్లోని సామగ్రిని మున్సిపల్ అధికారులు వాహనాల్లో తరలించేందుకు బుధవారం యత్నించారు. దీంతో దుకాణాదారులు అడ్డుకున్నారు. దుకాణదారులకు మున్సిపల్ అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. దుకాణాలు ఖాళీ చేయడానికి మరింత సమయం కావాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే.. జిల్లాకేంద్రంలోని పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న మున్సిపల్‌కు చెందిన 17 దుకాణాలకు ఫిబ్రవరి 22న బహిరంగ వేలం నిర్వహించారు. అత్యధికంగా వేలంపాట పాడి దక్కించుకున్న వారికి మార్చి 1 నుంచి దుకాణాలు అప్పగించాల్సి ఉంది. కానీ దుకాణాదారులు ఖాళీ చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో మున్సిపల్ సిబ్బంది దుకాణాల్లోని సామాన్లను తీసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో తమకు మరో పది రోజులు సమయం కావాలని మున్సిపల్ కమిషనర్ కోరగా ఇదివరకే రెండుసార్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చామని, తప్పనిసరిగా ఖాళీ చేయాల్సిందేననన్నారు. దీంతో దుకాణాదారులు మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ దృష్టికి తీసుకెళ్లారు. కాగా ఖాళీ చేయడానికి మరో నాలుగు రోజులు సమయం ఇచ్చారు.

మెదక్ పట్టణంలో మున్సిపల్ అధికారులుకు దుకాణాదారులకు మధ్య వాగ్వివాదం

శంకర్‌గౌడ్ మృతి కలిచి వేసింది

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవవేందర్‌రెడ్డి

చేగుంట, మార్చి 6: గుండెపోటుతో శంకర్‌గౌడ్ మృతిచెందడం తీవ్రంగా కలిచి వేసిందని, ఆయన మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటని, వారి కుటుంబానికి అండగా ఉంటానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నార్సింగి మండల కేంద్రానికి చెందిన సొసైటీ చైర్మన్ శంకర్‌గౌడ్ మంగళవారం గుండె పోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకుని డీసీసీబీ జిల్లా చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డితో కలిసి నార్సింగికి చేరుకుని శంకర్‌గౌడ్ మృతదేహానికి నివాళులర్పించారు. అంత్యక్రియల్లో దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ చిందం సబితారవీందర్, జడ్పీటీసీ భాణపురం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైలరాం బాబు, వైస్ ఎంపీపీ సుజాతాశంకర్, ఎంపీటీసీలు సత్యనారాయణ, ఆకుల సుజాత మల్లేశంగౌడ్, మాజీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్‌రెడ్డి, ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

నార్సింగి సొసైటీ చైర్మన్ శంకర్‌గౌడ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

శంకర్‌గౌడ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న డీసీసీబీ జిల్లా చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి తదితరులు

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన అధికారులతో శాఖల వారీగా అభివృద్ధిపై చర్చించారు. ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకుని తద్వారా అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. సమగ్ర కార్యాచరణతో ఈ నెల 15 వరకు నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు విద్య, వైద్యం ప్రాధాన్యతనివ్వాలని, వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నదని, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సలహాలు, సూచనలు అందించాలన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుల డేటా సరిచూడాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేశ్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, డీసీహెచ్‌వో పి.చంద్రశేఖర్, ఏడీ మైన్స్ జయరాజ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోలు

కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసిన టీఎన్జీవో ఉద్యోగులు

మెదక్, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : కలెక్టర్ రాహుల్ రాజ్ ను టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు కలెక్టరేట్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా యంత్రాంగం ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో, పాలన విధానంలో సహకరించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, జిల్లా సహా అధ్యక్షుడు ఎండీ ఇక్బాల్‌పాషా, కోశాధికారి ఎం. చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఎండీ ఫజలుద్దీన్, కోటి రఘునాథరావు, బి.లీల, సంయుక్త కార్యదర్శి రాధ, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మెదక్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు అరేళ్ల రామాగౌడ్, శ్రీకాంత్, వైద్య ఆరోగ్యశాఖ ఫోరం జిల్లా కార్యదర్శి మంజుల తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

చేగుంట : మక్కరాజిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులతో డీఈవో

- డీఈవో రాధాకృష్ణ

చేగుంట, మార్చి 6: విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిచాలని డీఈవో రాధాకృష్ణ అన్నారు. మండలంలోని మక్కరాజిపేట జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం అమరశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ మాక్ పోలింగ్‌ను డీఈవో రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంపీడీవో చిన్నారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ రాజ్యాంగంపై ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుపడానికి మాక్ పోలింగ్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఓటు హక్కుతో మంచి నాయకులను ఎన్నుకుని, మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బండి కవిత విశ్వేశ్వర్, ఉపాధ్యాయులు ఎం వెంకట్‌రాంరెడ్డి, గందే పాండు, మనోహర్‌రావు, శ్రీనివాస్, సలీం, ఉమరాణి, సరిత, రమ్య, శ్రీరేఖ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ చెన్నబోయిన మల్లేశం పాల్గొన్నారు.

రైతునేస్తంపై వీడియో కాన్ఫరెన్స్

నర్సాపూర్/ రామాయంపేట/ రామాయంపేట రూరల్, మార్చి 6 : నర్సాపూర్ రైతువేదికలో రైతునేస్తంపై వీడియో కాన్ఫరెన్స్ ను సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. వ్యవసాయ రంగంలో ఎలాంటి మెళకువలు నేర్చుకోవచ్చో అవగాహన కలిగించారు. నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో టెక్నికల్ ఏడీఏ వినయ్ విన్సెంట్, ఏడీఏ సంధ్యారాణి, ఎంపీపీ జ్యోతీసురేశ్, ఎంపీటీసీలు ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, ఏవోలు, ఏఈవోలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సాగు పద్ధతులపై అవగాహన ఉండాలి

సాంకేతిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కలిగించడానికే వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జి ఏడీవో రాజ్‌నారాయణ తెలిపారు. రామాయంపేట రైతువేదికలో రైతు నేస్తంపై ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. రైతులకు సేవలు అందించేలా విశ్వవిద్యాలయంలో పరిశోధన, ఫలితాలను క్షేత్రస్థాయిలో అందించడమే రైతునేస్తం ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో మెదక్ ఏడీఏ విజయనిర్మల, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

తూప్రాన్ మున్సిపల్‌లో నెగ్గిన అవిశ్వాసం

తూప్రాన్, మార్చి 6 : తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్‌పై సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు తూప్రాన్ ఆర్డీవో, ప్రిసైడింగ్ అధికారి జైచంద్రారెడ్డి ప్రకటించారు. అవిశ్వాస సమావేశాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు తూప్రాన్ మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారి సమక్షంలో నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్‌లో మొత్తం 16 మంది కౌన్సిల్ సభ్యులు ఉండగా, పార్టీలకతీతంగా 11 మంది కౌన్సిల్ సభ్యులు గత నెల 12న అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం అప్పటి కలెక్టర్ రాజర్షిషాకు అవిశ్వాస నోటీసులు అందజేశారు. బుధవారం 11 గంటలకు అవిశ్వాసంపై సమావేశం ప్రారంభమైనది. అవిశ్వాసానికి మొత్తం 2/3 కోరంతో 11 మంది కౌన్సిలర్లు అవసరం ఉండగా, తొమ్మిది మంది కాంగ్రెస్, ఒకరు బీజేపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి సహా 11 మంది హాజరై అవిశ్వాసానికి మద్దతు పలికారు. సమావేశం ప్రారంభమైన అరగంటలోనే అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో జైచంద్రారెడ్డి ప్రకటించారు. ఇదే విషయాన్ని ప్రొసీడింగ్ రూపంలో ఎన్నికల కమిషన్‌కు పంపుతామని, ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకున్న తర్వాత ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుంటామని, అప్పటి వరకు మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగుతారని ప్రిసైడింగ్ అధికారి జైచంద్రారెడ్డి తెలిపారు.

అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు ప్రకటిస్తున్న ఆర్డీవో జైచంద్రారెడ్డి

హర్యానా ఎన్ఎస్ఎస్ శిబిరానికి శ్రీధర్ ఎంపిక

శ్రీధర్‌కు ఎంపికైన ధృవపత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్ హుస్సేన్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 6 : మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి, ఎన్ఎస్ఎస్ వలంటీర్ శ్రీధర్ హర్యానాలో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనడం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు చొరవ, సామాజి